క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు : దుంపగడప గ్రామంలో టీడీపీకి చెందిన ఇద్దరు స్థానిక నాయకులు వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరారు. గ్రామానికి చెందిన మాదాసు సురేష్, అడ్డాల ప్రతాప్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. వారికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు పార్టీ కండువా వేసి స్వాగతం పలికారు.

ఆ జీవోను రద్దు చేయాలని దళితుల డిమాండ్



డీఆర్వో దాసిరాజుకు వినతిపత్రం అందచేస్తున్న దళిత ఐక్యవేదిక నాయకులు

సాక్షి, భీమవరం : దళితులకు వ్యతిరేకంగా ఉన్న 1998 మెమోను వెంటనే రద్దు చేయాలని దళిత ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్వో దాసి రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ మాట్లాడుతూ 1998 జీవోను టీడీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ జీవో దళితుల హక్కులను కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆ జీవోను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాలపర్తి జోనా, మరపట్ల మునియ్య, దాసరి సతీష్, ఎస్.రాజు, గొల్ల రాజకుమార్, వర్ధనపు పొలురాజు, సాదే మహేష్, బి.సతీష్, ఎస్.మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం డిపో మేనేజర్‌గా గిరిధర్ కుమార్



బాధ్యతలు స్వీకరించిన గిరిధర్‌కుమార్

భీమవరం (ప్రకాశం చౌక్) : భీమవరం డిపో మేనేజర్‌గా ఎస్.గిరిధర్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కమర్షియల్ (వాణిజ్య విభాగం) ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు సేవలు అందించి, నేడు భీమవరంలో డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో నాలుగేళ్ల భీమవరంలో పనిచే సిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం ఇక్కడ డిపో మేనేజర్‌గా పని చేస్తున్న వి.నరసింహమూర్తి ఏటీఎం కమర్షియల్‌గా ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు బదిలీ అయ్యారు. గిరిధర్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.వీరయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి



మాట్లాడుతున్న బాలగణపతి వర్మ

కాళ్ల : ప్రాతళ్లమెరక గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని, వాటిని పర్యవేక్షించి స్వాధీన పర్చుకోవాలని వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు వేగేశ్న బాలగణపతి వర్మ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో ఆర్ఎస్ నెంబర్ 33లో సుమారు ఎకరంన్నర విలువైన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుని దానిపై వస్తున్న లీజును అనుభవిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఆర్ఎస్ నెంబర్ 50లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని చెప్పారు. గ్రామంలో ప్రధాన రహదారి సైతం ఆక్రమణకు గురైందని సర్వే నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్) : భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జీవ ధ్వజస్తంభం మరమ్మతుల నిమిత్తం కళాపకర్షణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు బృందం, కుక్కల బాల వెంకటరత్నం, తాడికొండ కోటేశ్వరరావు గుప్తా, సరిపిడకల రామారావు, మట్టా నలిని మోహన్, గొనాబత్తుల మల్లేశ్వరరావు, అల్లూరి బంగార్రాజు, జానపాటి మధు, కడలి వెంకటేశ్వరరావు, కడలి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు



దుంపగడపలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహారాజు

ఆకివీడు : మండలంలోని దుంపగడపలో నాల్గో రోజు నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పలు చోట్ల ప్రజలు డ్రెయినేజీ, రోడ్ల సమస్యల్ని ప్రస్తావించగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇళ్ల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి పరిపాలన అందిస్తున్నారని, మళ్లీ ఆయనే సీఎం కావాలని కోరుకుంటున్నామని గ్రామస్తులు చెప్పడంపై పీవీఎల్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు–నేడు పథకం ద్వారా విద్యా, వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒకప్పుడు విద్యా రంగాన్ని ఏలిన కార్పొరేట్ సంస్థలు నేడు తోక ముడిచాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధితో కార్పొరేట్ ఆసుపత్రులకు గండి పడుతుందన్నారు. ఇప్పటికే పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, జిల్లా ఆసుపత్రులలో మెరుగైన వైద్యం, ఆధునిక పరికరాలు, అన్ని రకాల మందులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని పీవీఎల్ చెప్పారు. కాపునేస్తం, చేయూత పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన ఏర్పడిందన్నారు. కుల మత, వర్గ, పార్టీ బేధం లేకుండా పేదలకు సంక్షేమ పథకాల్ని పారదర్శకంగా పంపిణీ చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, నంద్యాల సీతారామయ్య, మోటుపల్లి గంగాధరరావు, జగ్గురోతు విజయ్‌కుమార్, జి.ధనరాజు, అంబటి రమేష్, ఎంపీటీసీలు పిన్నమరాజు సూర్యనారాయణరాజు, సొర్రా నాగబాబు, నాయకులు కొట్టు మాణిక్యాలరావు, అట్లూరి సంజయ్, కోయ అయ్యన్న, కుర్రెళ్ల పోలు, కవిటం సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, కశెట్టి వీరబాబు, చిక్కాల శ్రీను, తవిటి నాయుడు, పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, పడాల శ్రీనివాసరెడ్డి, ఎండీ.జక్కీ, గుండుగొలను సావిత్రీ, శిరపు శ్రీనివాస్, కేశిరెడ్డి దిలీప్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో సెమీ ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్లు

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరంలో విద్యుత్ శాఖాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం : జగనన్న కాలనీలకు విద్యుత్ సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెప్పారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్ విలేకర్లతో మాట్లాడుతూ భీమవరం పట్టణానికి సంబంధించి వేండ్ర వెళ్లేదారిలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ, గునుపూడి లేఅవుట్ జగనన్న కాలనీకి సంబంధించి రెండు సెమీ ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయన్నారు. వాటి ఏర్పాటుకు రూ.8 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే వీటి నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు. పేదల సొంతింటి కలలు నిజం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని దీనిలో భాగంగానే జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భీమవరం నియోజకవర్గంలోని భీమవరం పట్టణం, వీరవాసరం, భీమవరం మండలాల్లో సుమారు 15 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చినట్లు చెప్పారు. జగనన్న కాలనీలకు అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకున్నట్లు శ్రీనివాస్ చెప్పారు. సమీక్షా సమావేశంలో విద్యుత్‌శాఖ ఈఈ పీర్ అహ్మద్ ఖాన్, ఏడీ రాజగోపాల్ చౌదరి, ఏఈలు పద్మ, శ్రీనివాసరాజు, నరసయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సామాన్యుల జీవితంలోని సంఘర్షణలే కథలకు ముడిసరుకు



ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాలలో రచయిత కుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : కథల ద్వారా వాస్తవ జీవితంలో బహిర్గతంగాని కోణాలను వెలుగులోకి తీసుకురావాలని తెలుగు కథా రచయిత కూనపరాజు కుమార్ అన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన రచయితతో ముఖాముఖీ కార్యక్రమానికి ఆయన ముఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. కథాంశాల కోసం వెతుకలాట అవసరం లేదని మన చుట్టూ ఉండే సామాన్యుల జీవితాల్లో సాహిత్యంలోకి నమోదుకాని, అజ్ఞాతంగా వెలుగుచూడని సంఘటనలు, సంఘర్షణల్లో కథలకు ముడిసరుకు లభిస్తుందన్నారు. కథలకు ఇతివృత్తం, పాత్ర చిత్రీకరణ, సంభాషణలు, శిల్పనైపుణ్యం ముఖ్యమైనవని వాటిని సమపాళ్లలో కళాత్మకంగా వ్యక్తీకరించగలిగితే ఎవరైనా కథలు రాయవచ్చునన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీకేజే ప్రసూన మాట్లాడుతూ కథలు సామాజిక చైతన్యాన్ని కలిగిస్తూ మంచిని పెంచేవిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కథా విశ్లేషణ చేసిన విద్యార్థిని సాధనాల శివనాగమౌనికకు నగదు బహుమతి అందించారు. అనంతరం రచయిత కుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కలిగొట్ల గోపాలశర్మ, డాక్టర్ పి.అరవిందస్వామి, పి.రాజ శేఖర్, పి.అమూల్యారావు, కాకుమాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ పార్టీలతో బీజేపీ పొత్తు పెట్టుకోదు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సాక్షి, భీమవరం : రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయని ఈ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ కుటుంబ పార్టీలతో పొత్తు పెట్టుకునే ప్రశక్తేలేదని ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. భీమవరంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశాల్లో భీమవరం నుంచే ఎన్నికల శంఖారావం మోగనుందని పార్టీ అగ్రనేతలు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారన్నారు. బీజేపీకి నరసాపురం పార్లమెంట్‌కు వీడదీయలేని అనుబంధం ఉందని నరసాపురం పార్లమెంట్‌ను పార్టీ శాశ్వత నియోజకవర్గంగా మారుస్తామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు 5గురు కేంద్రమంత్రులు, ఇతర పార్టీ ప్రముఖులు హాజరుకానున్నారని చెప్పారు. పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ భీమవరంలో గతంలో మూడు పర్యాయాలు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని 4వ సారి జరిగే సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, కోడూరి లక్ష్మీనారాయణ, పేరిచర్ల వెంకట శ్రీనివాసరాజు (సుభాష్), కాగిత సురేంద్ర పాల్గొన్నారు.

ఉమర్ అలీషా కవి పురస్కారాల అందజేత



ఉమర్ అలీషా పురస్కారాన్ని అందుకుంటున్న కిరణ్ ప్రభ

భీమవరం(ప్రకాశం చౌక్) : మహిళాభ్యుదయం కోసం పాటుపడిన మహనీయుడు పూర్వ పీఠాధిపతి ఉమర్ అలీషా అని పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్.ఉమర్ అలీషా అన్నారు. డాక్టర్ ఉమర్ అలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో భీమవరం జువ్వలపాలెం రోడ్డులో ఉన్న ఆనంద్ ఫంక్షన్ హాల్ వద్ద సోమవారం దివంగత 6వ పీఠాధిపతి కవిశేఖర ఉమర్ అలీషా 78వ వర్ధంతి సభ నిర్వహించారు. ఉమర్ అలీషా సాహితీ సమితి ద్వారా అందిస్తున్న హుస్సేన్ షా కవి స్మారక సాహితీ పురస్కారాన్ని హైదరాబాద్‌కు చెందిన సాహితీ సేవకుడు సత్యవోలు లలిత కృష్ణ ప్రసాదరావుకు, ఉమర్ అలీషా కవి పురస్కారాన్ని సాహితీ విశ్లేషకుడు అమెరికాకు చెందిన కిరణ్ ప్రభకు అందజేశారు. ఇద్దరికీ రూ.25,116 చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఆచార్య గిరిజా మనోహర్ బాబు, ఆనంద గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు హాజరయ్యారు.

నేడు యనమదుర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

భీమవరం అర్బన్ : యనమదుర్రు గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు సోమవారం చెప్పారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో ఆరా తీసి ఆయా కుటుంబాలకు గత మూడున్నరేళ్లుగా అందిన సంక్షేమ లబ్ధి గురించి వివరిస్తారని పేర్కొన్నారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ మానుకోవాలి



విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ మానుకోవాలంటూ నిరసన దీక్షలు చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : తెలుగు ప్రజల పోరాటాలు, 32 మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయడాన్ని విరమించుకుని, ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ సోమవారం భీమవరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన దీక్షలు నిర్వహించారు. దీక్షలను భీమారావు ప్రారంభించి మాట్లాడారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడం రాష్ట్ర ప్రజలను అన్యాయానికి గురిచేయడమేనన్నారు. ఏఐటీయూసీ భీమవరం ఏరియా కార్యదర్శి చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ ప్రజా పోరాటాలను పరిగణనలోకి తీసుకోకుండా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పూనుకుంటూ నరేంద్రమోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ నిర్విరామంగా పోరాడుతుందన్నారు. నిరసన దీక్షల్లో కలిశెట్టి వెంకట్రావు, ఎం.సీతారాం ప్రసాద్, సికిలే పుష్పకుమారి, నామాన వెంకటేశ్వరరావు, సనపల శ్రీను, కోన గొల్లయ్య, ఆకలి రాము, కిలారి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరామర్శ

భీమవరం అర్బన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగిడి సాంబమూర్తి అకాల మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నాగిడిపాలెం గ్రామానికి చెందిన నాగిడి సాంబమూర్తి (40) ఈనెల 16న గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో సోమవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సాంబమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సాంబమూర్తి తండ్రి మాజీ సర్పంచ్ నాగిడి నరసింహస్వామి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఎంతో సేవ చేశారని ఆయన మృతి చెందడం, అనతి కాలంలోనే కుమారుడు సాంబమూర్తి చిన్నవయస్సులో అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. తల్లి సుభద్రను, కుటుంబ సభ్యులను పరామర్శించి తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ వెంట ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ నాగిడి నారాయణస్వామి, రామాని శివాజీ వర్మ, తిరుమాని శ్రీను, ఎంపీటీసీ బొమ్మిడి కొండరాజు, జల్లా కొండయ్య, చిల్లే వెంకటేష్, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

ఆకట్టుకున్న అల్లూరి సీతారామరాజు నాటకం



అల్లూరి సీతారామరాజు నాటకంలో ఓ సన్నివేశం

భీమవరం (ప్రకాశం చౌక్) : శ్రీమావుళ్లమ్మ అమ్మవారి 59వ వార్షిక మహోత్సవాల్లో సోమవారం సాయంత్రం 5 గంటలకు శ్రీశ్రీ మావుళ్లమ్మ, సూర్యోదయ ఆర్ట్స్ భీమవరం వారిచే ప్రదర్శించిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నాటకం ప్రేక్షులను రంజింపచేసింది. రాత్రి 8 గంటలకు సత్య ఆర్కెస్ట్రా అత్తిలి వారి సినీ సంగీత విభావరి అలరించింది. పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చి ఈ కళా ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో నీరుల్లికూరగాయ పండ్ల వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారి ఉత్సవాల్లో నేడు

శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి 59వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు హరికథ, రాత్రి 7 గంటలకు పంచరత్నములు నాటకం కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా నేతాజీ జయంతి



భీమవరం తాలూకా ఆఫీస్ కార్యాలయ ప్రాంగణంలో బోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ కళాశాలలో నేతాజీ విగ్రహానికి పూలమాలవేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్) : భరతజాతికి స్వాతంత్ర్యం తీసుకువచ్చేందుకు నిర్విరామంగా పోరాడిన మహనీయుడు, గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం కన్వీనర్ వి.రాధాకృష్ణ అన్నారు. భీమవరం తాలూకా ఆఫీస్ కార్యాలయం ప్రాంగణంలోని క్విట్ ఇండియా అమరవీరుల స్థూపం వద్ద సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని ఏబీఎస్‌వీకే ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి ఉపఖజాన అధికారి అల్లూరి రవివర్మ, వి.రాధాకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం రాదని భావించి గాంధీతో సైతం విభేధించిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. సాయుధ పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి పోరుబాట పట్టి, దేశం కోసం ప్రాణాలను అర్పించిన నేతాజీని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి స్రవంతి కార్యదర్శి చైతన్య ప్రసాద్ గురజాడ అప్పారావు రచించిన దేశంను ప్రేమించుమన్నా అనే దేశభక్తి గేయంను ఆలపించారు. పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పి సీతారామరాజు, కంబాల రామారావు, సురేష్ కుమార్, జన్మభూమి వెంకటేశ్వరరావు, టీఎస్ కృష్ణ, కె.చంద్రరావు, ఎ.భాస్కర్‌రావు, జి.సుబ్బరాజు, యు.నరసింహమూర్తి, ఏవీ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి నివాళి

సాక్షి, భీమవరం : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని భీమవరంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లంక కృష్ణమూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కనుమూరి వెంకటపతిరాజు, నడింపల్లి హరనాధరాజు, గిలకలశెట్టి రమణ, పెరుమాళ్ల మధుబాబు, తిరుమాని వసుమరాజు, నున్నా అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో...

ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. కళాశాల ఆవరణలో చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి కె దిన్ను, పి.గౌరిమహేష్, పి.అమూల్యారావు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో రెండు ఫిర్యాదులు

ఆకివీడు : స్పందన కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్ఎస్.శ్రీకర్ సోమవారం చెప్పారు. అజ్జమూరు గ్రామంలో కోల్డ్‌స్టోరేజ్, మూడు ఐస్ ఫ్యాక్టరీల మురుగునీటి కోసం పైప్‌లైన్ పనులకు అనుమతులు ఇవ్వవద్దని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆర్అండ్‌బీ రోడ్డుగుండా పైప్‌లైన్ నిర్మాణం వల్ల తమ పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన తోట వెంకటేశ్వరరావు గతంలో తన పొలం వద్ద ఉన్న పంట బోదెలోకి నీటి పైపులైన్, కరెంట్ లైన్ వేయడం వల్ల ఇబ్బంది కల్గుతుందని చేసిన ఫిర్యాదుపై తప్పుడు ఎండార్స్‌మెంట్ ఇచ్చారని, రూ.20 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపిస్తూ ఎండార్స్‌మెంట్ జిల్లా కలెక్టర్‌కు పంపడం దారుణమని, దానికి తగిన సమాధానం చెప్పాలని స్పందనలో ఫిర్యాదు చేశారని చెప్పారు. మురుగునీటి పైపులైన్ వెళ్లే ప్రాంతంలో దేవస్థానం భూమి ఉందని, దేవాదాయశాఖ దీనిపై స్పందించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.

నేడు ముగ్గుల పోటీలు

భీమవరం(ప్రకాశం చౌక్) : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం భీమవరం రాయలం రోడ్డులోని పద్మాలయ థియేటర్ సమీపంలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌ఓ దాసిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొనాలన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక బీవీ రాజు కళాశాల ప్రాంగణం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

శివరాత్రి మహోత్సవాలకు పందిరి రాట



పందిరి రాట నాటుతున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్) : గునుపూడి భీమవరం నందు వేంచేసియున్న శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానంలో శివరాత్రి మహోత్సవాల సందర్భంగా సోమవారం పందిరి రాట నిర్వహించి, కల్యాణం ఏర్పాట్లు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి, ధర్మకర్తలు, గ్రామస్తులు పాల్గొనగా, దేవాలయం కార్యనిర్వహణాధికారి అరుణ్‌కుమార్, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ట్రక్కును ఢీకొట్టిన కారు

ఆకివీడు : చినకాపవరం గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు సోమవారం ఢీకొట్టింది. గ్రామానికి చెందిన జవ్వాది నాగరాజు, చెన్నంశెట్టి మహంకాళి కారుపై పెదకాపవరం వైపు వెళ్లుతుండగా అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగింది. కారులోని ఇద్దరికీ స్వల్పగాయాలయ్యాయి.

వాసవీ మాతకు ప్రత్యేక పూజలు

భీమవరం అర్బన్ : దిరుసుమర్రు గ్రామంలో కొలువైయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా మహిళలు సామూహికంగా పసుపు, కుంకుమలు, శని, గౌరీ, విఘ్నేశ్వర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పర్రిపాటి శ్రీనివాస్, సచివరపు శ్రీకాంత్, సోమ వెంకటేష్, సోమ కపర్తి, జూలూరి నాగేశ్వరరావు, బలబద్ర బాబి, విశ్వేశ్వర గుప్త, పెంటపాటి సూర్యనారాయణ మూర్తి, సోమ నాగరాజు, బొబ్బిలి సెట్టి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.